జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 24 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 5

## రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా రివార్డులను అందుకున్న జిల్లా అధికారులు

గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన అధికారులను ప్రశంసించిన రాష్ట్ర డీజిపి డా. జితేందర్ ఐపిఎస్



2లో... ▸



## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా

# అధికారులు కృషిచేయాలి

**సమీక్ష సమావేశంలో అధికారులతో మంత్రి పొంగులేటి**

*భద్రాచలం, నవంబర్ 23 (ప్రజాజ్యోతి ):*

అధికారులు ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న వివిధ సంక్షేమ పథకాలు అమలయ్యేలా కృషిచేసి పేదలకు ఎలాంటి సమస్యలు రాకుండా పనులు చేస్తే సామాన్యులు అన్నివిధాలుగా లబ్దిపొందుతారని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువవుతాయని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం భద్రాచలం పట్టణం లోని కేకే ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆలోచనను ఆచరణలో పెట్టి గిరిజన కుటుంబాలకు, గిరిజన రైతులకు, గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధతో పనిచేసి పేదలకు చెందాల్సిన అన్ని పథకాలు అందేలా చొరవ చూపాలన్నారు. బీటీ రోడ్లు, చెక్ డ్యాములు, కరెంటు స్తంభాలు, గిరిజన రైతులకు త్రీ పేస్ విద్యుతు , మిషన్ భగీరధ, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా సరఫరా చేయు మంచినీటి విషయంలో, ఆరోగ్యశాఖ ద్వారా ప్రజలకు అందించే సేవల విషయంలోనూ ఎలాంటి లోటుపాట్లు కలగకూడదన్నారు. పంచాయతీరాజ్ చేపట్టిన రోడ్లన్నీ నియోజక వర్గంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు . భద్రాచలంలో డంపింగ్ యార్డ్ నిర్మాణం

మిగతా 2లో... ▸

## రామయ్యను దర్శించుకున్న మంత్రి పొంగులేటి



*భద్రాచలం, నవంబర్ 23 (ప్రజాజ్యోతి ):*

భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారిని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శనివారం దర్శించుకున్నారు. తొలుత మంత్రి పొంగులేటికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద, ఆలయంలో మంత్రి పూజలు నిర్వహించగా అర్చకులు



మిగతా 2లో... ▸

## రిటైర్ అయిన సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

**ఈనెల 27న కార్మికుల ఖాతాల్లో జమ కానున్న బోనస్**



సింగరేణి సంస్థ సిఎండీ ఎన్.బలరామ్

*కొత్తగూడెం సింగరేణి, 23 నవంబర్ ( ప్రజాజ్యోతి )*

సింగరేణి సంస్థలో 2023– 24 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 1, 2024 నుంచి అక్టోబరు 24, 2024 మధ్యలో పనిచేసి రిటైర్డ్ అయిన కార్మికులకు సంబంధించిన పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీమ్ ( దీపావళి బోనస్ ) సొమ్మును విడుదల చేస్తున్నామని, ఈనెల 27వ తేదీన వారి ఖాతాల్లో బోనస్ సొమ్ము జమ అవుతుందని సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ తెలిపారు. శనివారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రిటైర్ అయిన 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి గరిష్టంగా


మిగతా 2లో... ▸



# చలి పంజా!

గతంలో ఎన్నడూ లేని విధంగా చలి పంజా విసురుతుంది.. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చలి తీవ్రత నుంచి శరీరాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ స్వెటర్లు, జర్కిన్ లు, ముసుగులను ధరిస్తున్నారు. చలి తీవ్రత కారణంగా ప్రధాన రహదారులు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, మార్కెట్ లు ఉదయం వేలలో బోసిపోతున్నాయి.. ఉదయం 8 గంటల వరకు మంచుకురవడంతో పాటు చలి గాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఆ గాలికి శరీరాన్ని కాపాడుకునేందుకు వినియోగించే ఉన్ని దుస్తులకు ప్రస్తుతం మంచి గిరాకీ ఉంది.

- పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- ఉదయం మంచు దుప్పటి!
- వ్యవసాయ కూలీలు, కార్మికుల పనులకు అడ్డంకి
- ఉన్ని దుస్తులకు పెరిగిన గిరాకీ



◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

## రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా రివార్డులను అందుకున్న జిల్లా అధికారులు

**టేకులపల్లి, నవంబర్ 23, ప్రజాజ్యోతి:**

భద్రాచలం పోలీస్ స్టేషన్లో గంజాయి అక్రమ రవాణా కేసుల్లోని నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన సీఐ నాగరాజు రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుధీర్ లకు శనివారం రాష్ట్ర డీజిపి డా.జితేందర్ ఐపిఎస్ తమ కార్యాలయంలో రివార్డులను అందజేశారు. ఈ సందర్భంగా డిజిపి చేతుల మీదుగా అరువార్డులను అందుకున్న అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. 2023 సంవత్సరంలో ప్రభుత్వం నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేవిధంగా కృషి చేసిన అప్పటి ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఎస్సై శ్రీకాంత్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుదీర్ లు శనివారం డీజీపీ కార్యాలయంలో రివార్డులను అందుకున్నారు. సి ఆర్. నెంబర్. 169/2023, భద్రాచలం పిఎస్ లో 480 కిలోల నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు ముద్దాయిలకు పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,ఒక్కొక్కరికి లక్ష రూపాయల జరిమానా సిఆర్. నెంబర్. 198/2023, భద్రాచలం పిఎస్ లో 484 కిలోల నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు ముద్దాయిలకు 12సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు జరిమానా పడేవిధంగా కోర్టు వారికి సాక్షాధారాలను సమర్పించి సమర్ధవంతంగా పనిచేసినందుకు గాను వీరి ప్రతిభను గుర్తించి ఇట్టి రివార్డులను అందజేయడం జరిగింది. వీరి ముగ్గురితో పాటు నేరస్తులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయకుమార్ ని కూడా జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

## రిటైర్ అయిన సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

(మొదటి పేజీ తరువాయి...)

93, 750 రూపాయలు చొప్పున మొత్తం 18 కోట్ల 27 లక్షల రూపాయలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ నెల 27న రిటైర్డు కార్మికుల ఖాతాల్లో జమ చేయడానికి తగు ఏర్పాట్లు చేయాలని ఆయన ఆర్థిక , సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

## రామయ్యను దర్శించుకున్న మంత్రి పొంగులేటి



(మొదటి పేజీ తరువాయి...)

శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలు శ్రీలక్ష్మితాయారు, శ్రీఅభయాంజనేయస్వామివార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను అర్చకులు మంత్రికి వివరించారు. ఆయన వెంట భద్రాచలం, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, జారె ఆదినారాయణ, ఆలయ ఈవో రమాదేవి, అర్చకులు, ఆలయ ఉద్యోగులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## రామాలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి పొంగులేటి

భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకున్న అనంతరం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడుతూ భద్రాచలం రామాలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా ఇప్పటికే రూ.70కోట్లు రామాలయం మాడవీధుల అభివృద్ధి కోసం విడుదల చేయడం జరిగిందని తెలిపారు. మాడవీధుల అభివృద్ధికి రెండెకరాలకు పైగా భూమి కావాలని, ఇప్పటికే అధికారులు దానికి సంబంధించి ల్యాండ్ ప్రజల వద్ద నుంచి గుర్తించడం జరిగిందని, త్వరలోనే రామాలయం అభివృద్ధి జరగడం ఖాయమని స్పష్టం చేశారు. అనంతరం ఆలయ అధికారులతో కలిసి మాడవీధుల అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులున్నామని, రామాలయ అభివృద్ధిలో ముందుంటామని పొంగులేటి అన్నారు. భద్రాద్రి ఆలయంపై ప్రేమ ఉంది కనుకే ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ఇక్కడ ప్రారంభించామని మంత్రి గుర్తుచేశారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా

# అధికారులు కృషిచేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

పూర్తయినందున మిషనరీని అమర్చి 15 రోజుల్లో ప్రారంభించాలని, మారుమూల గ్రామాల్లో ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన రోడ్ల పనులు పూర్తి చేయాలని , ఫారెస్టు అనుమతులు ఏమైనా ఉంటే కలెక్టర్, పీవోల ద్వారా ఫారెస్టు అధికారులను సంప్రదించి క్లియరెన్స్ తీసుకుని వారంలో పనులయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న గృహలక్ష్మిలో 200యూనిట్ల ఫ్రీ కరెంట్ తప్పనిసరిగా ఇవ్వాలని, రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా త్రీఫేజ్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గంలో భద్రాచలం పర్ణశాల ఆర్ డబ్లుఎస్, మిషన్ భగీరథ ద్వారా సరిగా నీటి సరఫరా జరగడంలేదని తన దృష్టికి వచ్చిందని, వెంటనే గిరిజనులకు మంచినీటి సమస్య లేకుండా సరఫరా చేయాలన్నారు. ఆశ్రమ, జీపీయస్ లో టీచర్ల కొరత లేకుండా సర్దుబాటు చేయాలన్నారు. గిరిజన గ్రామాల్లో పీహెచ్ సి లలో సిబ్బంది గిరిజనులకు అందుబా ఉండి వైద్య సేవలు అందించాలని, డయాలసిస్ రోగులకు ప్రత్యేకంగా భద్రాచలంలో వైద్యం అందించాలని,ప్రయాణభారం పడకుండా చర్లలో డయాలసిస్ సెంటర్ ప్రారంభించి వైద్య సేవలందించాలని వైద్యశాఖను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రైతులందరికీ రైతు బోనస్, ప్రమాదబీమా కింద రూ. 5లక్షలు అందించేలా చూడాలని, పత్తికొనుగోలు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు . తొలుత మంత్రి పొంగులేటి భద్రాచలం ఏఎంసీ కాలనీలో పర్యటించి నిర్మాణం పూర్తయి ఖాళీగా ఉన్న ఇందిరమ్మ, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. 250 ఇళ్లు పూర్తికాగా చిన్న చిన్న మరమ్మతుల కారణంగా ఖాళీగా ఉంచడంతో పాడైపోవడానికి ఆస్కారం ఉంటుందని రూ.12.62కోట్లతో నిర్మాణం చేపట్టిన ఇండ్లు తప్పనిసరిగా పేదవారైన గిరిజన లబ్దిదారులను గుర్తించి అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సగం వరకు నిర్మాణం చేపట్టి మిగిలిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఉంటే కలెక్టర్,పీవో అనుమతుల ద్వారా కరెంటు సమస్య, మైనర్ రిపేర్లు ఏమైనా ఉంటే పనులు ప్రారంభించాలన్నారు. ఆ ఇళ్లను డిసెంబర్ నాటికి పూర్తిచేసి లబ్దిదారులకు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, జారె ఆదినారాయణలతో పాటు కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఏపీవో డేవిడ్ రాజ్ , ఎస్సీ రోహిత్ రాజ్ , మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు , ఐటీడీఏ డీడీ మణెమ్మ, ఈఈ తానాజీ, మల్టీజోన్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# చలి పంజా!

**ఇల్లందు, నవంబర్ 23, ప్రజాజ్యోతి:**

చలి తీవ్రతకు తట్టుకోలేక కొంత మంది ద్విచక్ర వాహనదారులు రాత్రులు తమ ప్రయాణాలను రద్దు చేసుకుంటున్నారు. తెల్లవారుజామున 5గంటల నుంచే పారిశుధ్య కార్మికులు టి స్టాల్స్, ఆకుకూరలు అమ్మేవారు, పేపర్ బాయ్స్, ఆటో కార్మికులు, టిఫిన్ సెంటర్లు, హోటల్స్ వారంతా పనుల్లో నిమగ్నమవుతుంటారు. రాత్రి సమయాల్లో భారీగా ఉష్ణోగ్రతలు పడిపోవడం వల్ల ప్రజలు మంటలు వేసుకొని చలి తీవ్రత నుంచి కొంత ఉపశమనం పొందుతున్నారు. అంతేకాకుండా చలి తీవ్రతను బట్టి జలుబు, దగ్గు, జ్వరం తదితర ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నం కావడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. వయసు పైబడిన వారు, చిన్న పిల్లలు రాబోయే చలికాలంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. గ్రామాలలోని ప్రజలు వ్యవసాయపు పనులపైనా ప్రతి నిత్యం బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుంది. ముందు జాగ్రత్త చర్యగా తగు జాగ్రత్తలు తీసుకొని తమదైనందిన కార్యక్రమాలు జరుపుకున్నట్లు అయితే ఆరోగ్యపరమైన విషయాలలో ముందు చూపుతో కుటుంబాలను కాపడుకున్న వాళ్ళమవుతామని పలువురు సూచిస్తున్నారు.







### మార్కెట్ లో ఉన్ని దుస్తులకు గిరాకీ...

చలి తీవ్రత కారణంగా మార్కెట్ లో ఉన్ని దుస్తులకు గిరాకీ భారీగానే పెరిగింది. నిన్న మొన్నటి వరకు ఉన్ని దుస్తుల వ్యాపారం మందకొడిగా సాగినా ఇప్పుడు కొనుగోళ్లు పెరిగాయాని తెలుస్తుంది. దింతో వ్యాపారం ఊపందుకుంది. స్వేటర్లు, మంకీ క్యాపులు, జర్కిన్ లు, తలకు ధరించే ఉన్ని దుస్తుల అమ్మకాలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు.

### వెచ్చని నేస్తాలు ....

కొనుగోలుదారుల మనసును అత్తుకునే వెచ్చని దుస్తులు అమ్మకానికి పెట్టారు. ముఖ్యంగా చలితో పాటు వర్షానికి కూడా తట్టుకునేలా టూ ఇన్ వన్ వంటివి అందుబాటులో ఉన్నాయి. చిన్నారులను ఆకర్శించే విదంగా పలు రకాల జంతువుల బొమ్మలతో కూడిన స్వేటర్లు ఉన్నాయి. మహిళలు, వృద్ధులకు అనుకూలమైన బటన్, జిప్ బనియన్ టైప్ తదితర రకాల పలు రంగులలో అమ్మకానికి పెట్టారు. ఏది ఏమైనా చలితీవ్రత పెరగడంతో ప్రజలు చలి మంటలు, ఉన్ని దుస్తులపై ఆసక్తి చూపుతున్నారు.

# పల్లెల్లో పత్తి కొనుగోలు దళారుల దందా!

★ గిరిజన రైతులను నిలువుదోపిడీ

★ చోద్యం చూస్తున్న వ్యవసాయ మార్కెటింగ్ శాఖ

★ నిలువు దోపిడీని కట్టడి చేయాలి సేవాలాల్ సేన డిమాండ్



టేకులపల్లి, నవంబర్ 23, (ప్రజాజ్యోతి):

గ్రామాలలో పత్తి కొనుగోలు చేసేందుకు దళారులు పుట్టగొడుగుల వెలుస్తున్నారు. రైతుల అవసరాలను ఆసరాగా తీసుకొని తక్కువ ధరకే పత్తిని కొనుగోలు చేసుకుంటూ జేబులు నింపుకుంటున్నారు. పల్లెలలో కొనుగోలు వ్యాపారం చేయాలంటే వ్యవసాయ మార్కెటింగ్ శాఖ నుంచి అనుమతులు తీసుకోవలసి ఉంటుంది. కానీ ఎటువంటి అనుమంతులు లేకుండా మండలంలో యదేచ్ఛగా వ్యాపారాన్ని పత్తి కొనుగోలు దందాను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో టేకులపల్లి మండలంలోని 36 గ్రామపంచాయతీల పరిధిలోని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ శాఖ పరిధిలో ఉన్నటువంటి ప్రాంతాలు గిరిజన ప్రాంతాలే ఉండగా, గిరిజన రైతులను నిలువు దోపిడి చేస్తున్న పట్టించుకోవడం లేదు. గిరిజన రైతులు ఎక్కువగా వ్యవసాయం చేయడం మనకి తెలిసిందే మార్కెట్లో నడుస్తున్న రేట్ల గురించి వారికి తెలియజేయకుండా ఇష్టానుసారంగా, వారికి ఇష్టం వచ్చిన రేట్లులాతో పత్తి కొనుగోలు చేయడం పత్తిలో తేమ ఎక్కువగా ఉంది అంటూ ఇంకా తక్కువ రేటుతో కొనడం జరుగుతుంది అని వారు ఆరోపిస్తున్నారు. అలాగే ప్రస్తుతం గ్రామాలలో తిరిగి కాటాలు పెట్టుకొని ఊరు రా తిరుగుతూ పగలు పత్తి రాత్రి వేళల్లో దొంగతనాలు చేయడం గత కొన్ని రోజుల క్రితం చూశాం అయినా వ్యవసాయ శాఖ మార్కెట్ అధికారులు ఎక్కడ ఉన్నారు అని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్ ప్రశ్నిస్తున్నారు. ఇలా రైతులను మోసం చేయడం వల్ల మీకేం లాభం అన్యాయంగా రైతుల వద్దకు కొంటున్న పత్తి, ధాన్యం లకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా వ్యవసాయ శాఖ మార్కెట్ అధికారులు చూపాలని డిమాండ్ చేశారు. అలాగే ఊరిలో తిరుగుతూ అలక సోలకగా పత్తిని కొనుక్కుపోతున్న వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, అలాగే మండలం వ్యాపారం చేస్తున్న పెర్టిలైజర్స్ షాపు లకు లైసెన్సులు ఉన్నాయా లేవా అని తనిఖీ చేయరా అని ప్రశ్నిస్తున్నారు. లైసెన్సు లేని షాపులపై చర్యలు తీసుకోవాలి. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన చెక్ కట్టకుండా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలకు తెల్ల బంగారాన్ని తరలిస్తున్నవారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆశ్చర్యంగా ఉందని వారు అన్నారు. ఆరుకాలం కష్టపడ్డ రైతుకు మాత్రం నిరాశ మిగులుతుంటే మండలంలో, గిరిజన గ్రామాల్లో వ్యాపారం చేసుకుంటూ కోట్లు గడిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయానికి గండిపడుతుంటే మార్కెట్ అధికారులు ఎక్కడున్నారు. చెక్‌పోస్ట్‌లలో డ్యూటీలు చేస్తున్నారా లేదా అని వారు ఆరోపిస్తున్నారు.

# సిపిఎం మండల కార్యదర్శిగా మచ్చా రామారావు

–13 మందితో మండల కమిటీ ఎన్నిక

– మండల సమస్యలపై తీర్మానాలు,

– పోరాటాలకు, ప్రజలను సిద్ధంచేయాలని పార్టీశ్రేణులకు పార్టీపిలుపు

చర్ల, నవంబర్ 23 (ప్రజాజ్యోతి)





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో శుక్రవారం జరిగిన మండల 9వ మహాసభ లో మండల కార్యదర్శిగా మచ్చా రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సిపిఎం పార్టీ మండల కమిటీని 13 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా మచ్చా రామారావు ఎన్నికయ్యారు మండల కమిటీ సభ్యులుగా కారం నరేష్, పొడుపు గంటి సమ్మక్క, తాటి నాగమణి, బందెల చంటి, దొడ్డి హరినాగ వర్మ, పామరు బాలాజీ, బి.నవీన్, రాధాకుమారి, విజయశీల, శ్యామల చంద్రం, షారోని, వరలక్ష్మి, ఎన్నికయ్యారు. చర్ల మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై రానున్న కాలంలో సమరశీల పోరాటాలు చేయాలని అందుకు ప్రజల్ని సమాయత్తం చేసే దిశగా పార్టీ శ్రేణులు గ్రామస్థాయి వరకు వెళ్లి ప్రజా సమస్యలపై పోరాటాలకు రూపకల్పన చేయాలని సిపిఎం చర్ల మండల నూతన కమిటీకి సిపిఎం పార్టీ శ్రేణులు సూచించారు.

# రైతు సమస్యల పరిష్కారానికి ఉద్యమానికైనా సిద్ధం: ముద్దా బిక్షం

వ్యవసాయ మార్కెట్లలో దళారుల అక్రమ దోపిడీని అరికట్టాలి.

రైతు పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలి.

రైతును మోసం చేస్తున్న దళారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి



చర్ల, నవంబర్ 23 (ప్రజా జ్యోతి)

చర్ల మండల కేంద్రంలోని కామ్రేడ్ డీవీకే భవన్లో శనివారం జరిగిన సిపిఐ యం ఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా పార్టీ చర్ల మండల కమిటీ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దబిక్షం మరో జిల్లా నాయకురాలు కల్పన లు పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ రైతు పండించిన పంటలన్నిటికీ న్యాయమైన కనీస మద్దతు ధరలు నిర్ణయించాలని ప్రభుత్వమే విస్తృతంగా కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం ఖరీఫ్ పంటలన్నిటికీ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర ఖర్చుల ప్రతిపాదికన కనీస మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రా లు విస్తృతంగా ఏర్పాటు చేసి అన్ని జిల్లాలలో వేగవంతం చేయాలని వారు అన్నారు. వ్యవసాయ మార్కెట్లలో దళారుల అక్రమ దోపిడీని అరికట్టాలని వారు కోరారు. తేమ పేరుతో పంటధరలు తగ్గించరాదని, షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీని చేయాలని రైతు భరోసా ఖరీఫ్ రబీ కలిపి 15 వేల రూపాయలు రైతు ఖాతాలో వెయ్యాలని దొడ్డు సన్నధాన్యాలతో పాటు అన్ని పంటలకు 500 బోనస్ చెల్లించాలని పసుపు, మిర్చి, చెరుకుకు, ఎంఎస్పీ ధరలు ప్రకటించాలని అన్నారు. రైతు బీమా పంటల బీమాకు ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి అమలు చేయాలని ధరణి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. లేని ఎడల ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ సమస్యలన్నిటి పరిష్కారం కై రైతు సంఘం ఆధ్వర్యంలో మండలాల్లో, డివిజన్లో, జిల్లా కేంద్రాలలో, కార్యక్రమాలు కొనసాగడం జరుగుతుందని వారు తెలిపారు. అందులో భాగంగానే అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం చర్ల మండల నాయకులు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని శనివారం చర్ల స్థానిక ఎమ్మార్వో గారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు సిమిడి సుజాత, సాయన్న, చుక్కన్నా, మండల నాయకులు పూజారి సామ్రాజ్యం, మెహముద, నరసింహ, చెన్నం మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన జిల్లా నాయకులు




టేకులపల్లి, నవంబర్ 23, (ప్రజాజ్యోతి):

మండలంలోని బర్లగూడెం పంచాయతీలోని జంగాలపల్లి గ్రామంలో సిసి రోడ్లు పనులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను గుత్తేదారులు నాణ్యతతో పూర్తి చేయాలని వారికి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే అభివృద్ధి అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులు స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. వారి అభివృద్ధి బాటలోనే మేము కూడా నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఈది గణేష్, గ్రామస్తులు పూనెం మోహన్ రావు, క్రాంతు, పెనక సుధీర్, చింత కళ్యాణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

జూలూరుపాడు / నవంబర్ 23 (ప్రజా జ్యోతి ):



జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఈనెల 24వ తేదీన శేషగిరి భవన్లో జరిగే ఆటో వర్కర్స్ యూనియన్ 3వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) మండల కార్యదర్శి నిమ్మటూరి లచ్చయ్య పిలుపునిచ్చారు. శనివారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఆటో మోటార్ రంగ సమస్యల పరిష్కారం కోసం 1969లో మొట్టమొదటి ఆటో రిక్షా డ్రైవర్ యూనియన్ స్థాపించడం జరిగిందన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన ఆటో వర్కర్స్ తలరాత మాత్రం మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహాలక్ష్మి పథకం ప్రవేశ పెట్టడంతో ఆటో క్యాబ్ డ్రైవర్లు తీవ్రంగా నష్టపోయారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి నెలకు 12,000 ఆర్థిక సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో కార్మికులకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలన్నారు. అర్హులైన ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆటో కార్మికుల సమస్యల సాధన కోసం తలపెట్టిన ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా 3వ మహాసభను విజయవంతం చేయాలన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నారాటి ప్రసాద్, కంచర్ల జములయ్య నగేష్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## భద్రాచలం బిఎస్పి అధ్యక్షుడిగా కొండ చరణ్ నియామకం

భద్రాచలం టౌన్, నవంబర్ 23 (ప్రజాజ్యోతి )



భద్రాచలం నియోజక వర్గ బహుజన్ సమాజ్ వాది పార్టీ (బిఎస్పీ) నూతన అధ్యక్షుడిగా చర్ల మండలానికి చెందిన కొండ చరణ్ నియమిస్తూ బిఎస్పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం నూతన నియోజకవర్గ అధ్యక్షుడు చరణ్ మాట్లాడుతూ.. భద్రాచలం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. భద్రాచలం అభివృద్ధి కోసం ప్రభుత్వంపై పోరాడుతానని అన్నారు.

## ప్రత్యేక పురస్కారం అందుకున్న ఎస్సై రాణా ప్రతాప్



**జూలూరుపాడు, నవంబర్ 23(ప్రజా జ్యోతి )**

మాదకద్రవ్యాల రవాణా, మత్తు పదార్థాల నియంత్రణకు జూలూరుపాడు ఎస్.ఐ రాణా ప్రతాప్ కృషికి అభినందిస్తూ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని, ప్రత్యేక రివార్డును అందుకున్నారు. సమాజానికి సవాలుగా మారుతున్న మాదక ద్రావ్యాల రవాణా, వినియోగం, మత్తు పదార్థాల నియంత్రణకు ఎస్సై రాణా ప్రతాప్ బాధ్యతాయుతంగా కృషి చేశారు. ఇందులో భాగంగానే గంజాయి పట్టి వెత కేసులో నేరస్థులకు 20ఏళ్ల జైలు శిక్ష పడే విధంగా ఆయన కేసును సమర్థవంతంగా విచారణ చేపట్టారు. ఈ సమర్థతను గుర్తించిన రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నత అధికారులు శనివారం హైదరాబాద్ లకిడికపూల్ లోని డిజిపి కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎస్ఐ రాణా ప్రతాప్ ను పోలీసు ఉన్నత అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ ఐపీఎస్, స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో సందీప్ శాండిల్య ఐపీఎస్, ప్రాసిక్యూషన్ డైరెక్టర్ జయంతి తోపాటుగా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు చేయూతగా నిలిచిన ఎమ్మెల్యే తెల్లం



**భద్రాచలం టౌన్, నవంబర్ 23(ప్రజాజ్యోతి )**

భద్రాచలం పట్టణానికి చెందిన నిరుపేద దివ్యాంగ కుటుంబానికి ఆర్థిక పునరావాస పథకం క్రింద మంజూరైన సుమారు రూ॥ 5,30,000/-లక్షల విలువగల చెక్కులను ఆయా సంబధిత చైల్డ్ వెల్ఫేర్ అధికారిణి శ్రీమతి లేనినా సమన్వయంతో భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు సంబధిత లబ్ధిదారులకు క్యాంపు కార్యాలయం వేదికగా అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి అండగా నిలుస్తుందని, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులను ప్రతి ఒక్క టీచర్ దత్తత తీసుకోవాలి

**-జిల్లా విద్యాధికారి M. వెంకటేశ్వర చారి**

**భద్రాచలం టౌన్, నవంబర్ 23(ప్రజాజ్యోతి )**

శనివారం భద్రాచలం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి ఎం.వెంకటేశ్వర చారి ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్.సతీష్ కుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు ను ప్రతిరోజు నమోదు చేయాలని, విద్యార్థులందరికీ ఏపీ ఏ ఏ ఆర్ కార్డు జెనరేట్ చేయాలని తెలియజేశారు. పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, పదవ తరగతి విద్యార్థులను ప్రతి ఒక్క టీచరు దత్తత తీసుకొని, ఆ లిస్ట్ ను వెంటనే జిల్లా కార్యాలయమునకు పంపించాలని ఆదేశించారు. ఈ సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు 100% ఫలితాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేయసారు.



# ఆదివాసీల ఆచార వ్యవహారాలు అంతరించిపోకుండా కాపాడుకోవాలి

**- ఆదివాసీ వంటకాలను రుచిచూసిన మంత్రి పొంగులేటి**







**భద్రాచలం, నవంబర్ 23 (ప్రజాజ్యోతి ):**

ఆదివాసీల ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సాంప్రదాయాలను అంతరించి పోకుండా కాపాడుకోవడమే కాకుండా పాతకాలం ఆదివాసీ వంటకాలు మర్చిపోకుండా నేటికి ఆచరించడం చాలా సంతోషకరమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం పర్యటనలో భాగంగా హౌసింగ్ గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. మంత్రి పొంగులేటితో పాటు ఎంపీ బలరాంనాయక్ ను ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్ ఘనస్వాగతం పలికారు. అనంతరం గెస్ట్ హౌస్ లో ఆదివాసీ గిరిజన మహిళలు తయారుచేసిన ఆదివాసీ వంటకాలను ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, జారె ఆదినారాయణలతో కలిసి రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజన మహిళలు తయారుచేసిన ఆదివాసీ వంటకాలు మైమరపింపచేశాయని వారిని ప్రత్యేకంగా అభినందించారు. డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, కలెక్టర్ జితేష్ వి పాటిల్, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చర్ల మండలంలో భారాస బతికేనా...?

**భారాసను వీడి కాంగ్రెస్ లో చేరిన మండల నాయకులు**

**కండువాకప్పి సాదరంగా ఆహ్వానించిన మంత్రి, ఎంపి, ఎమ్మెల్యే.**



**చర్ల, నవంబర్ 23 (ప్రజా జ్యోతి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని బారాస పార్టీకి వెన్నుముకగా చెప్పుకునే పార్టీ శ్రేణులు గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల దగ్గర నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై వలసల పర్యంతం కొనసాగిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి-ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ముగ్ధులై శనివారం నాడు భద్రాచలం నియోజకవర్గానికి చెందిన పలు పార్టీలకు చెందిన సుమారు 400 మంది నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పార్లమెంట్ సభ్యులు, పోరిక బలరాం నాయక్ మరియు స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. జనవరిలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో కాంగ్రెస్ పార్టీ బలం మరింత పుంజుకునే అవకాశాలు మెండుగా నే ఉన్నాయి. బారాస పార్టీలోని కొంతమంది ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారి చెప్పు చేతుల్లో ఉండే కొంత మంది కార్యకర్తలు సైతం స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బారాస ఘోరంగా విఫలమైన సంగతి ప్రజలందరికీ తెలిసిన విషయమే అయినప్పటికీ భారాస పార్టీ మీద మక్కువతో కొంతమంది ప్రజలు స్థిరంగా ఉన్నప్పటికీ వారు అభిమానించే స్థానిక నాయకులు సైతం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో మండలంలో బారాస బలహీనమవుతున్నట్లు ప్రజలు బాహాటంగా చెప్పుకుంటున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భద్రాచల పర్యటన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి వసుధ ఫౌండేషన్ ఆర్థికసాయం

**భద్రాచలం, నవంబర్ 23 (ప్రజాజ్యోతి ):**



పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన క్యాన్సర్ బాధితురాలు జి అనూషకు వసుధ ఫౌండేషన్ బాధ్యులు రూ.10వేలు శనివారం ఆర్థికసాయం అందించారు. ఈ చెక్కును వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు, సభ్యులు పీవీ సత్యనారాయణ అందజేశారు. క్యాన్సర్ తో బాధపడుతున్న అనూష వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ను ఆశ్రయించగా ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించి ఈ నగదు మంజూరు చేశారు. ఆర్థికసాయం అందించిన వసుధ ఫౌండేషన్ కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

**భద్రాచలం ,నవంబర్ 23, (ప్రజాజ్యోతి ):**

భారస రాష్ట్ర నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు భద్రాచలం అంబేద్కర్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు . పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచి పెట్టారు .ఈ కార్యక్రమంలో గాడిద దామోదర్ ,పొడుటూరి రమాదేవి,కె వి రమణ గుంజా ఏడుకొండలు అయినాల రామకృష్ణలు పాల్గొన్నారు.



# భద్రాద్రి రామయ్యకు సువర్ణ తులసి అర్చన





**భద్రాచలం టౌన్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి )**

శ్రీసీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో శనివారం స్వామివారికి సువర్ణ తులసి అర్చన నిర్వహించారు. ముందుగా అర్చకులు ఆలయ తలుపులుతెరిచిస్వామివారికిసుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవాకాలం, నిత్య బలిహరణం, అభిషేకం తదితర నిత్య పూజా కార్యక్రమాలు జరిపారు. అనంతరం బేడా మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై రామయ్య నిత్య కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా చిత్రకూట మండపంలో ఏర్పాటుచేసినసత్యనారాయణ స్వామి వ్రతంలో భక్తులు పాల్గొన్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం యొక్క ఉపాలయమైన అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం బ్రహ్మశ్రీ సన్యాసి శర్మ చే కార్తీక పురాణ ప్రవచనం,లలితా సహస్ర నామ పారాయణం,భక్తి సంగీతం అనంతరం కూచిపూడి నృత్య కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# జండా ఊపుతూ క్రీడలు ప్రారంభించిన కొత్వాల

### డి వై ఎస్ ఓ, జి వై రెడ్డి,మున్సిపల్ కమిషనర్


### ఘనంగా ప్రారంభమైన జిల్లాస్థాయి సబ్ జూనియర్ల ఛాంపియన్ పోటీలు





**పాల్వంచ, నవంబర్ 23, (ప్రజా జ్యోతి ):**

(శనివారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పట్టణం, శ్రీనివాస్ కాలనీ నందు గల మినీ స్టేడియంలో అథ్లెటిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అండర్ 8 బాల, బాలికలకు విభాగంలో 50 మీటర్లు,100 మీటర్ల పరుగు పందెంలు మరియు స్టాండింగ్ బోర్డు జంప్ తో పాటుగా, అండర్ 10 బాల,బాలికల విభాగంలో 100 మీటర్లు మరియు 300 మీటర్ల పరుగు పందెంలు, లాంగ్ జంప్ పోటీలు, అండర్ 12 బాల, బాలికల విభాగంలో 100 మీటర్లు, 400 మీటర్లు, 600 మీటర్లు పరుగు పందేలతో పాటుగా లాంగ్ జంప్ మరియు షాట్ పుట్ క్రీడలను నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రీడల్లో నైపుణ్యత చూపించాలని క్రీడల పట్ల ఆసక్తి ఉంటే ఆ విద్యార్థులకు మానసిక ఉల్లాసం ఉత్సాహం ఎంతో మెనూ గా ఉంటుందని మన ప్రాంతంలో ఇంత మంచి క్రీడా ప్రాంగణం ఉండడం కూడా ఎంతో సంతోషకరమని తెలిపారు. అనంతరం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులు నియమితులైన డాక్టర్ గంగిరెడ్డి యుగంధర్ రెడ్డిని శాలువాతో సన్మానించడం జరిగినది. జిల్లా అథ్లెటిక్స్ సెక్రటరి కె.మహిధర్ మాట్లడుతూ ఈ పోటీలనుంచే 25మంది అథ్లెట్లను ఎంపికచేసి డిసెంబరు 1 న మంచిర్యాల లో జరగబోవు రాష్ట్ర సబ్ జూనియర్ చంపియన్షిప్ కు పంపుతామని తెలిపారు. అండర్ 8,10,12 విభాగాల, పోటీ విజేతలకు రాష్ట్ర మార్క్ ఫెడ్ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, డివై&ఎస్ఓ పరంధామరెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి మరియు మున్సిపల్ కమిషనర్ సుజాత ల చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగినది,ఈ కార్యక్రమంలో భాగంగా ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వై వెంకటేశ్వర్లు, సెక్రెటరీ ఆర్ రాంప్రసాద్, చైర్మన్ కే మహేందర్, పాల్వంచ బ్రాండ్ అంబాసిడర్ సింధు తపస్వి ,నాగేంద్ర,గిరి,కృష్ణ ,కాంగ్రెస్ నాయకులు ఎర్రం శెట్టి ముత్తయ్య, పులి సత్యనారాయణ, కందుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



BHADRADRI KOTHAGUDEM DISTRICT ATHLETICS ASSOCIATION

Affiliated to Telangana Athletic Association,District Youth & Sports Office,District Olympic Association(Regd. No.16 of 2017)

Office Correspondence:H.No.23-1-76/A/1,Srinivasa Colony, Palvoncha Pin:507115 Phone:9440116105

Mail:kothagudemathletics@gmail.com: Bloger:kothagudemathletics.blogspot.com

| President | Vice Presidents | Treasurer | Joint Secretaries | General Secretary |
|---|---|---|---|---|
| RADHA KRISHNA 885456030 | SUNANDA KORI, M.NARESH, CH.SUDHKAR, G.SAGAR | B.HANUMANTHA RAO 7207402792 | D.MALLIKARJUNA RAO, P.NAGENDER, J.GIRIPRASAD, K.SINDHU | K.MAHIDHAR 9440116105 |

KDAA/DSAC/2024 Dated:01.09.2024

CIRCULAR

We are glad to inform you that the Bhadradri Kothagudem District Athletics Association is proposed to conduct DISTRICT SUB JUNIOR ATHLETIC CHAMPIONSHIP on 23.11.2024 at 8.00am at Sports Authority MiniStadium Grounds,Srinivasa Colony, Palvanchaal, to pick up Bhadradri Kothagudem District Athletic Team to take part in 10th Telangana State Sub Junior Athletics Championship to be held on 1st December,2024 at Mancheryala.

The following events will be conducted for various age groups:-

| UNDER 8 BOYS &GIRLS | UNDER 10 BOYS&GIRLS | UNDER 12 BOYS&GIRLS |
|---|---|---|
| 50M | 100M | 100M |
| 300M | 300M | 400M |
| Standing Broad Jump | Long Jump | 600M |
| | | Shot Put Long Jump |

GENERAL:-

1) This Championship is open to all for Bhadradri Kothagudem District athletes only.
2) No Entrée fee for participation.
3) The First Three Places winners will be presented with Medals & Merit Certificates.
4) The athletes are advised to take part in their correct age group only and should carry their date of birth certificate before age verification committee at the Venue.
Boys&GirlsUnder 8 Years-Born between - 02.12.2016 & 01.12.2018
Boys&GirlsUnder 10 Years-Born between- 02.12.2014 & 01.12.2016
Boys&GirlsUnder 12 Years-Bornbetween- -02.12.2012 & 01.12.2014
5) The athletes are advised to report on23.11.2024 at 8.00 am at the venue and for further details please contact District Athletic Coach Sri P.Nagender, Nos.8328616737and 9963659598

K.MAHIDHAR,M.A.,NIS.,B.PEd.,PMIR.,
General Secretary,
BHADRADRI KOTHAGUDEM DISTRICT ATHLETICS ASSOCIATION

C.C. Secretary,T.A.A.,Hyd.
DYSO, Bhadradri Kothagudem

# సింగరేణి ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కు ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్



**కొత్తగూడెం సింగరేణి / 23 నవంబర్ (ప్రజాజ్యోతి ):**

రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ లో సింగరేణి ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ లో అన్ని ఏరియాలో ప్రవేట్ సెక్యూరిటీ గాడ్స్ పాల్గొన్నారు, సింగరేణి సౌజన్యంతో గ్రౌండ్ ఇతర ఫెసిలిటీస్ ఇవ్వడం జరిగింది. ఈ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా ఏఐటి యుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ లు హాజరయ్యారు. అనంతరం వారు క్రీడాకారులను ఆర్గనైజర్స్ ను అభినందిస్తూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా నిర్వహించాలని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా నిలవాలని అన్నారు. సింగరేణిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియా రన్నారుగా, కార్పొరేట్ ఏరియా విన్నారుగా నిలవడం జరిగిందని తెలిపారు. గెలుపొందిన రన్నర్ , విన్నర్స్ సెక్యూరిటీ క్రీడాకారులకు రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపికలను రజాక్ అందజేశారు. దీనిని ఆర్గనైజేషన్ చేసిన రవిచంద్ర,, ఈశ్వర్ సింగరేణి యాజమాన్యానికి యూనియన్ ప్రతినిధులకు దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, క్రీడాకారులు మోహన్ రెడ్డి, రాంబాబు , సంపత్ కుమార్ , భాష,శాంతమూర్తి ,ఈశ్వర్, రవిచంద్ర, ఈశ్వర్, అర్జున్, అన్ని ఏరియాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# రైతులు బోనస్ ను సద్వినియోగం చేసుకోవాలి

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 23 (ప్రజాజ్యోతి ):**

సన్నధాన్యం సాగుచేసిన ప్రతి రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో శుభ్రపరిచి నిబంధనల ప్రకారం విక్రయించుకుని బోనస్ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాబూరావు శనివారం కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. జిల్లాలో వానాకాలం సీజన్లో 1.61.511 ఎకరాల్లో వరిసాగు రైతులు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో సన్నారు 1.54.193 ఎకరాలు, దొడ్డురకాలు 7317 ఎకరాల్లో సాగుచేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లాలో 160 ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి కేంద్రాల్లో సన్నాలు, దొడ్డు రకాలు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో నేటివరకూ 4027 క్వింటాల సన్నవరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, సన్నరకాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.500 క్వింటాలకు జమచేయడం జరిగిందని, రైతులు సన్నరకాలకు బోనస్ ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

# సేవాలాల్ సేన ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాలు ఆవిష్కరణ



**లక్ష్మీదేవి పల్లి / 23 నవంబర్ (ప్రజాజ్యోతి ):**

మండలంలోని గడ్డి గుట్ట గ్రామంలో మండల నాయకులు బోడ శీను నాయక్ అధ్యక్షతన శనివారం సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ చేతుల మీదుగా ప్రజా రగ్ జోళ్ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లావుడియా వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడతగా నిర్వహించే ప్రజా రగ్ జోళ్ యాత్ర తొమ్మిది జిల్లాలలో చేపట్టడం జరిగిందని, అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం సేవాఘడ్ సేవాలాల్ మహారాజ్ మందిరం నుండి డిసెంబర్ ఎనిమిదోవ తారీఖున మొదలుకానుందని తెలిపారు.జిల్లాలో ఉన్న చుట్టుపక్కల తండాల నుండి లంబాడి బిడ్డలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రజా రగ్ జోళ్ యాత్ర ను విజయవంతం చేయాలని కోరారు. సేవాలాల్ సేన పోరాట ఫలితంగా సాధించుకున్న విజయాలు చాలా ఉన్నాయని అందులో గిరిజన తండాలను గుడాలను పంచాయతీలుగా సాధించుకోవడం జనాభా దామాస ప్రకారం ఆరు శాతం నుండి 10 శాతం గిరిజన రిజర్వేషన్ పెంపుదలతో కృషి చేయడం సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చేయడం, అదేవిధంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇప్పించడంలో సేవాలాల్ సేన ముఖ్యపాత్ర పోషించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో సామాజికంగా రాజకీయ ఆర్థిక విద్య ఉద్యోగ రంగాలలో గిరిజనులపై నిత్యం జరుగుతున్న భౌతిక దాడులను చూస్తుంటే గిరిజన జాతిని అణిచివేయుటకు బలమైన కుట్ర జరుగుతుందనేది అర్థమవుతుందని అన్నారు. అందుకు మనకు మనమే రక్షించుకుంటూ గిరిజనుల పట్ల ప్రభుత్వ పాలకులు చూపిస్తున్న వివక్షతను ఎండగడుతూ గిరిజన చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గిరిజన మేధావులకు విద్యావంతులకు విజ్ఞప్తి చేశారు గత ఎన్నికలలో ప్రభుత్వ పాలకులు గెలువుకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని రంగాలలో గిరిజనులకు రావాల్సిన హక్కులను పోరాడి సాధించుకునే దిశగా సెంట్రల్ కమిటీ ఆదేశానుసారం ప్రజలను చైతన్యం చేయుటకు మరెన్నో న్యాయమైన డిమాండ్లతో ప్రజా రగ్ జోళ్ యాత్ర చేపట్టడం జరిగిందని అన్నారు. గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి. జీవో నెంబర్ 3ను పునర్దించి చట్టబద్ధత కల్పించాలి 100% అవకాశాలు ఏజెన్సీ గిరిజనులకు కల్పిస్తూ చట్టబద్ధత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ సురేష్ నాయక్, బోడ రాందాస్ నాయక్, బానోత్ నాగ నాయక్ ,బోడ నాగేశ్వరావు నాయక్, ధరావత్ సురేష్ నాయక్ ,బోడ రాంబాబు నాయక్, ధరావత్ అనిల్ నాయక్ , గుగులోత్ రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు.